వైఎస్సార్‌సీపీ నాయకుడికి ఎంపీ పరామర్శ


శ్రీరాములును పరామర్శిస్తున్న ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి

వేముల: మండలంలోని అమ్మయ్యగారి పల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీరాములును కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీరాములు చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అమ్మయ్యగారిపల్లె గ్రామానికి వెళ్లి శ్రీరాములును పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని.. అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.

సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలి

వేంపల్లె: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు అన్నారు. స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనలేక అమాయక ప్రజలను మోసం చేస్తూ కొందరు సైబర్ నేరగాళ్లు డబ్బు లాగేస్తున్నారన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రొజెక్టర్ ద్వారా ఆ విభాగాధిపతి షంషీయుద్దీన్ వివరించారు. వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ సతీష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాగలక్ష్మీదేవి, అరవింద్, మాధవరావు పాల్గొన్నారు.

హింసకు వ్యతిరేకంగా నిలబడటం ప్రజల బాధ్యత

ఎర్రగుంట్ల: హింసకు వ్యతిరేకంగా కలసికట్టుగా ప్రజలే నిలబడాలని, మహిళలపై వేధింపులు అరికట్టేందుకు పోరాడడం ప్రజల బాధ్యత అని డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్ అన్నారు. యర్రగుంట్ల పొదుపు సంఘం కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. కేంద్ర మంత్రి వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పోట్లదుర్తిలో ర్యాలీ నిర్వహించారు.

వల్లూరు(చింతకొమ్మదిన్నె): చింతకొమ్మదిన్నె వెలుగు కార్యాలయం ప్రాంగణంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా సోమవారం మహిళా సంఘం సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగేశ్వరరావు, ఎంపీడీవో, వెంకటసుబ్బారెడ్డి, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు శిక్షణ

ఎర్రగుంట్ల: మండల పరిధిలోని నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలపై శిక్షణ తరగతులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దారు శోభన్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణయ్య, రేష్మ, జాన్సన్, రాజకుమార్‌రెడ్డి, రహంతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన

జమ్మలమడుగు రూరల్: పట్టణంలోని బ్యాంకుల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు సూచించారు. డీఎస్పీ చాంబర్‌లో సీఐ ఎస్.లింగప్ప ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ఖాతాదారులు తమ బ్యాంక్‌లకు డబ్బు విత్ డ్రా చేసే సమయంలో సలహాలివ్వాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్ఐ కల్పన పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలని వినతి

జమ్మలమడుగు: అర్హులైన చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరుచేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివనారాయణ తెలిపారు. ఆర్డీఓ సాయిశ్రీని సోమవారం కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారన్నారు. రాయితీ రుణాలు, ఇంటి స్థలాలకు అర్హత కోల్పోతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కొండయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

యువత దేశ భక్తి కలిగి ఉండాలి


విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

పులివెందుల టౌన్ : యువత దేశ భక్తి కలిగి ఉండాలని, సమాజంపై సేవాభావంతో మెలగాలని ప్రిన్సిపల్ జోజి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో జాతీయ ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు భారత పౌరుడిగా, ఎన్‌సీసీ క్యాడెట్‌గా దేశ సంరక్షణలో పాలు పంచుకోవాలన్నారు. అనంతరం వీర జవాన్లకు ఎన్‌సీసీ క్యాడెట్లతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యుడు ఫాదర్ అమల్ రాజ్, ఎన్‌సీసీ ఏఎన్‌ఓ శ్యామ్యూల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, హైస్కూల్, ఎస్సీ కాలనీ, టీటీడీ కళ్యాణ మండపం, శ్రీచైతన్య స్కూల్, కాపు వీధి, అమ్మవారిశాల, బిడాలమిట్ట తదితర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని జేఈ శివ దినేష్ తెలిపారు. వేంపల్లె 33/11కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

బ్యాంకు పథకాలపై ప్రజలకు అవగాహన

సింహాద్రిపురం: మండలంలోని సుంకేసుల గ్రామస్థులకు సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సింహాద్రిపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ కృష్ణకిశోర్ బ్యాంకు పథకాలు, ఇన్సూరెన్స్, రుణాలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల బృందం పాటలు, మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి.

వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాలి

వల్లూరు: ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా తిరుపతి ఎస్వీయూకు చెందిన ప్రాచీన భారత దేశ చరిత్ర సంస్కృతి, పురావస్తు విభాగం విద్యార్థులు సోమవారం పుష్పగిరి, ఒంటిమిట్ట, నందలూరు కట్టడాలను సందర్శించారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.భాస్కర్‌రెడ్డి విద్యార్థులకు కట్టడాల సంరక్షణ, పరిరక్షణ ఆవశ్యకత, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.శ్యామల, డాక్టర్ డి.గోవిందు, డాక్టర్ కె.వెంకటేష్‌నాయక్, డాక్టర పి.హేమ, డాక్టర్ ఎస్.వినోద్ పాల్గొన్నారు.

సంక్రమణ వ్యాధులపై అవగాహన

పులివెందుల టౌన్: విద్యార్థులు సంక్రమణ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని కరస్పాండెంట్ ఫాదర్ అమల్ ఆరోగ్య రాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల (వైఎస్ఆర్ఆర్) విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ అమల్ ఆరోగ్యరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా సమాజంలో చైతన్యం తీసురావాలన్నారు.అనంతరం అవగాహనా పోస్టర్లను ప్రదర్శించారు. ఫాదర్ జోజిరెడ్డి,ఉదయ్ కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగ సంఘం నాయకుడికి సన్మానం

వల్లూరు(చింతకొమ్మదిన్నె): అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్.గంగాధర్‌ను చింతకొమ్మదిన్నె మండలం జె.కొత్తపల్లె జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.సురేష్ బాబు, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తిక సందడి


పుష్పగిరిలో దైవ దర్శనానికి క్యూలో వేచివున్న భక్తులు


వేముల: భైరవేశ్వరస్వామిని దర్శించుకునేందుకు క్యూలో నిలబడిన భక్తులు


పెండ్లిమర్రి: ఆలయ అవరణంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు


కమలాపురం(చెన్నూరు): స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

వేంపల్లె: కార్తికమాసం చివరి సోమవారం రోజున వేంపల్లిలోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన దుర్గా గవి మల్లేశ్వరస్వామి ఆలయంలో మహిళలు 50,365 వత్తులతో తయారుచేసిన కార్తిక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

వీరపునాయునిపల్లె: మండలంలోని అనిమెల సంఘమేశ్వర ఆలయంలో శివ పార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. దాతలు అన్నదానం చేశారు.

కమలాపురం(చెన్నూరు): మండలంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేముల: మండలంలోని నల్లచెరువుపల్లె సమీపాన వెలసిన మోపూరి భైరవేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. విజేత ఎద్దుల యజమానులకు బహుమతుల ప్రదానం చేశారు.

వల్లూరు: పుణ్యక్షేత్రమైన పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి, సంతాన మల్లేశ్వరుడు, సాక్షి మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మహిళలు ఆలయ ధ్వజస్తంభం వద్ద ప్రాంగణంలో కార్తిక దీపాలు వెలిగించారు. పుష్పగిరి వైద్యనాథ స్వామి ఆలయంలో అభిషేకాలు జరిపారు. సమీపంలోని కామాక్షీదేవి ఆలయంలో కుంకుమార్చన చేశారు.

జమ్మలమడుగు: కార్తిక సోమవారం రోజున పట్టణం, మండలంలోని శైవాలయాలు కిక్కిరిసిపోయాయి. గ్రంథే సోమే శ్వర, రామలింగేశ్వరాలయాల్లో మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. పలు ఆలయాల్లోనూ భక్తులకు దాతలు అన్నదానం చేశారు.

లింగాల: మండలంలోని పార్నపల్లె కోనమల్లేశ్వరస్వామి ఆలయంలో తిరుణాల వైభవంగా జరిగింది. కర్ణాటక, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు. సాయంత్రం కోనమల్లేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.


పుష్పగిరిలో ప్రత్యేక అలంకరణలో చెన్న కేశవ స్వామి


వేంపల్లె: పత్యేక అలంకరణలో గవిమల్లేశ్వరస్వామి


కమలాపురంలోని పాతాళ సోమేశ్వరుడు


జమ్మలమడుగు పట్టణంలోని గ్రంథేసోమేశ్వరుడు


లింగాల: ప్రత్యేక అలంకరణలో కోనమల్లేశ్వరస్వామి

పులివెందుల టౌన్: పట్టణంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివుడిని స్మరిస్తూ ఆలయాలలో ప్రదక్షిణలు నిర్వహించి బిల్వార్చన, పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం జరిపారు. మిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామికి వేద పండితులు రుద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణల ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిశాలలోని నగరేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వరస్వామి(బసవన్న కట్ట) ఆలయంలో అర్చకులు భీమలింగమూర్తి శివార్చన చేశారు. గురుజంగమ వీరశైవ లింగాయతులు ఆకుపూజ చేశారు.

వల్లూరు: వల్లూరులోని భవానీ శంకరస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీచక్ర సహిత భవానీ మాతకు కుంకుమార్చన జరిపారు. పెద్దపుత్త, పెద్దలేబాక, అంబవరం, పైడికాలువ, తప్పెట్ల, గంగాయపల్లె ఆలయాల్లో రుద్రాభిషేకం చేశారు.

కమలాపురం: మండలంలోని శివాలయాల్లో కార్తిక శోభ సంతరించుకుంది. భక్తులు ఉదయాన్నే కార్తిక దీపాలు వెలిగించారు. టి.చదిపిరాళ్లలోని శివపార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. పాతాళ సోమేశ్వరాలయంలో దీపాలు వెలిగించి స్వామిని దర్శించుకున్నారు. గంగవరంలో శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించారు.

పెండ్లిమర్రి: మండలంలోని గంగనపల్లె పొలాల్లో వెలసిన పాలతల శైవ క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు కోనేరులో పుణ్య స్నానాలు చేసి ఆలయ అవరణలో కార్తిక దీపాలు వెలిగించారు. ఈఓ క్రిష్ణానాయక్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం మల్లేశ్వర స్వామి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

సింహాద్రిపురం: మండలంలోని గురుకుంట్లలో తిరణాల ఘనంగా ముగిసింది. పులివెందుల డిపో నుంచి ఆర్టీసీ బస్సులను నడిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ తులసీనాగప్రసాద్ చర్యలు చేపట్టారు.

పెండ్లిమర్రి: వెల్లటూరు శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. న్యూ కేటగిరి విభాగం ఎద్దులబండలాగుడు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు.

బుగ్గ క్షేత్రంలో రవీంద్రనాథ్‌రెడ్డి పూజలు

వల్లూరు(చింతకొమ్మదిన్నె): మండలంలోని బుగ్గ మల్లేశ్వరస్వామి ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిత్యానందరెడ్డి, పులి సునీల్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రహాసరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, గూడా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


సింహాద్రిపురం: ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


వీరనాయునిపల్లి: సంగమేశ్వరాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు


వల్లూరు: బుగ్గ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్న రవీంద్రనాథ్‌రెడ్డి


వేముల: బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి